# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 312 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.06.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తోఏపీ ముఖ్యమంత్రి



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 5**

కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## మాజీమంత్రి బొత్సపై పోలీసులకు ఫిర్యాదు



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 5**

గుంటూరు జిల్లాలో మాజీమంత్రి బొత్స సత్యనారాయణపై రాజధాని అమరావతి రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాసనమండలిలో అమరావతిని శ్మశానంతో పోలుస్తూ బొత్స మాట్లాడారు. దీంతో బొత్స వ్యాఖ్యలు తమ మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రాజధాని రైతు కంచర్ల జగన్మోహనరావు, అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య అన్నారు. ఈ మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి5**

ఏపీలో ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, రాజకీయ పరిణామాలు.. తాజా పరిస్థితులపై అమిత్‌షాతో చర్చిస్తున్న సీఎం చంద్రబాబు ఏపీ అభివృద్ధిలో కీలక పాత్రపై అమిత్‌షాతో చంద్రబాబు చర్చకేంద్రం నుంచి మరింత సహాయ, సహకారాలపై అమిత్‌షాతో చర్చ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయంపై అమిత్‌షాకు వివరణ ఎమ్మెల్యే కోటాలో కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చ ఏపీ నుంచి ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఎంపికపై చర్చ

## మే నెలలోతల్లికి వందనం అమలు మంత్రి లోకేశ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 5**

తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. "తల్లికి వందనం' పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ఇస్తాం. బడ్జెట్లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటేఅంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తాం" అని లోకేశ్ చెప్పారు.

## బడ్జెట్‌పై స్పందించిన మాజీ సీఎం జగన్



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 5**

కూటమి అధికారంలోకి వచ్చాక రెండు బడ్జెట్‌లు పెట్టారు 2 బడ్జెట్లలోనూ ప్రజలను చంద్రబాబు మోసం చేశారు–జగన్ బాబు షూరిటీ మోసం గ్యారంటీ అన్నట్టుగా బడ్జెట్ ఉంది ఆత్మస్తుతి–పరనింద అన్నట్టుగా బడ్జెట్ ప్రసంగం ఉంది హామీల గురించి అడిగితే సమాధానం లేదు–జగన్ మొదటి బడ్జెట్‌లో హామీలకు కేటాయించిందేమీ లేదు రెండో బడ్జెట్‌లోనూ అరకొర కేటాయింపులే–జగన్

## ఏపీలో డ్వాక్రా మహిళలకు సర్కార్ తీపికబురు!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 5**

ఏపీ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు 5 శాతం వడ్డీతో రూ.లక్ష రుణం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అవసరాల కోసం వీటిని అందించనుంది. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలకు సీఎంవో ఆమోదం తెలిపింది. ఈ పథకం కోసం ఏటా రూ.1,000 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. మహిళా దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం.

## ఇంటర్ విద్యార్థులకు తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క శుభాకాంక్షలు

**ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి**
**ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి మంత్రి సీతక్క**



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 5

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5 నుంచి జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని రాష్ట్రమంత్రి సీతక్క ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తుకు మరో అడుగు వేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని మంత్రి వర్యులు సీతక్క తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ విజయోస్తు విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు అల్ ది బెస్ట్ తెలిపారు

## కార్పొరేషన్ చైర్మన్‌గా నాగబాబు త్వరలోనే నియామకం!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**




మార్చ్ 5 ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు కీలక పదవి దక్కబోతున్నట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ కోరిక మేరకు నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలని తొలుత నిర్ణయించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు ఒక స్థానాన్ని కూడా కేటాయించారు. అయితే, నాగబాబుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి అయితేనే బాగుంటుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆయనను కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తారని సమాచారం. అందులో భాగంగా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తూ పర్యావరణానికి దోహదం చేసే బాధ్యతలు కలిగిన కార్పొరేషన్‌కు ఆయన పేరును పరిశీలించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

**అమరావతి, నివాస్ న్యూస్ మార్చి 5**



ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు ద్వారా పిడి కేసులు పెడతాం ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 5**




ఏపీ సిఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయి. రాజకీయ పరిణామాల గురించి హోంమంత్రి అమిత్ షాతో చర్చించాం. ఎన్డీయే మున్ముందు ఏవిధంగా ముందుకెళ్లాలనే దానిపై చర్చ జరిగింది. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించాం. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు వచ్చాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. ప్రైవేటు భూములను బలవంతంగా 22ఏలో చేర్చారు. అటవీ భూములను కూడా ఆక్రమించారు. గుజరాత్లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతాం. గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

# పేద కుటుంబానికి ఆడబిడ్డ పెళ్లి కొరకు ఆర్థిక సహాయం

## బి టి యం సేవా ఫౌండేషన్ తిమ్మయ్య



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా దామరగిద్ద గ్రామానికి చెందిన బాడలి అనంతమ్మ బాడలి సిద్ధప్ప దంపతులు వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఒక బాబు వ్యవసాయ కౌలు రైతు కుటుంబం... అప్పుల బాధతో నాలుగు సంవత్సరాల కిందట బాడల సిద్ధప్ప తన పొలం వద్ద ఉరేసుకొని చనిపోయాడు తన రెండో కూతురు పెళ్లి కొరకు తన పరిస్థితులు ఇబ్బందులు ఉండగా ఇదే విషయాన్ని బిటిఎం తిమ్మయ్య దృష్టికి తీసుకెళ్లగా స్పందించి తమ బీటీఎం సేవ ఫౌండేషన్ తరపున ద్వారా ఆర్థిక సాయం చేశారు

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన రాజంపేట టీడీపీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్



**ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్**

రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి పవన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి ఈ పరీక్షల్లో మీ బంగారు భవితకు బాటలు వేయాలి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉమ్మడి అన్నమయ్య జిల్లా విద్యార్థిని విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి పవన్ కుమార్ ఆల్ ద బెస్ట్ చెప్పారు వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా ఉండాలి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి వేసవి కాలం కావడంతో డి హైడ్రేట్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి సరిగ్గా చేస్తే విజయం లభిస్తుంది ఒత్తిడి ఆందోళన కు కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి ప్రశాంతంగా చదివి అంకితభావంతో ప్రయత్నించి మీ మేధస్సును పూర్తిగా వినియోగించుకోండి విజయం మీ సొంతం అవుతుంది ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటూ ఆల్ ది బెస్ట్ చెప్పిన రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పవన్ కుమార్

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో దోహా నుంచి బంగ్లాదేశ్ వెళ్తున్న ఖత్తర్ విమానం అత్యవసర ల్యాండింగ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 5**

విమానంలో ఒక మహిళ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మెడికల్ ఎమర్జెన్సీ కోసం విమానం అత్యవసర ల్యాండింగ్ చేసిన పైలట్లు ఆసుపత్రికి తరలిస్తుండగా మహిళ మృతి

# తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిశాయి జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 కేంద్రాల్లో 4.476 మంది విద్యార్థులు గాను 4.436 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్షలు రాశారని 140 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్వజ రైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు. తో పరీక్షలు జరిగాయి

# హైకోర్టును ఆశ్రయించిన పోసాని




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 5**

ఏపీలో టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై కర్నూలు, పాతపట్నం, విజయవాడ ఆదోనిలో నమోదైన కేసులను కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. మతం, జాతి, నివాసం, భాషా ఆధారంగా తాను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయనుందుకు తనపై బి ఎన్ ఎస్ సెక్షన్ 196(1) కింద నమోదు చేసిన కేసు చెల్లదని పిటిషన్లో పేర్కొన్నారు. 41ఏ కింద నోటీసుల ఇచ్చి విచారణకు మాత్రమే తీసుకోవాలన్నారు.

# వివాదాస్పద అధికారిణిగా ముద్రపడిన దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్



**విశాఖపట్నం జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 5**

ఏసీ కాళింగిరి శాంతి మంగళవారం విశాఖపట్నంలో విచారణకు హాజరయ్యారు. ఆమె ఇక్కడ ఏసీగా పనిచేసినప్పుడు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యం లో ఆమెను సస్పెండ్ చేసిన ప్రభుత్వం. విచారణకు ఆదేశించింది. విశాఖలోని కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో శో భారాణిని విచారణాధికారిగా నియమించారు. ఈ క్రమం లో శాంతి విచారణకు హాజరయ్యారు. ఆమెపై ఎక్కడెక్కడ ఆరోపణలు ఉన్నాయో(విశాఖపట్నం, అనకాపల్లి, కృష్ణా జిల్లా) ఆయా జిల్లాల అధికారులను కూడా రప్పించారు. కాగా, విచారణ సందర్భంగా శాంతి తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ తోసి పుచ్చారు. తాను ఎలాంటి తప్పులూ చేయలేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఫైళ్లను ఇస్తే.. వాటిని పరిశీలించి తగిన సమాధానం చెబుతానని తెలిపారు. తాను దేవదాయ శాఖ భూములు కాపాడానని, ఆదాయం పెంచానని చెప్పుకొన్నారు. విశాఖ లో ఏసీగా పనిచేసినప్పుడు శాంతి తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. తన పరిధిలోలేని ఆలయాల వ్యవహారాల్లో తలదూర్చి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ధర్నాలు చేశారు. నాడు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డితో ఉన్న పరిచయాలను ఉపయోగించుకొని ఆమె అందరినీ బెదిరించి దారికి తెచ్చుకున్నారు. ఒకే సమయంలో మూడు పోస్టుల్లో పనిచేశారు. ఈ క్రమంలో ఆమె లంకెలపాలెంలో పరదేశమ్మ ఆలయానికి చెందిన భూమిని ఆక్రమించుకున్న వారికే లీజుకు ఇచ్చారు. అందుకు భారీగా ముడుపులు అందుకున్నారని ఆరోపణలున్నాయి. ఏసీ పోస్టుకు సరైన అర్హత లేకుండానే విధుల్లో చేరారనే ఆరోపణలు వచ్చాయి.

## స్థలం కేటాయింపుకై తహశీల్దార్ ను కలిసిన ఏఈఈ

అశ్వారావుపేట. నియోజక వర్గం లో కొండ రెడ్ల (పీవీ టీజీ – పర్టికులర్ లీ వలనేబుల్ ట్రైబల్ (గ్రూప్స్) విద్యాభివృద్ధి కోసం మరో గురుకులం నిర్మించాలనే కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తలంపుకు మరో ముందడుగు పడింది. గురుకులంనిర్మించడానికిఅశ్వారావుపేట మండలంలోని రెడ్డిగూడెం పంచాయితీలో కనీసం 5 ఎకరాలు స్థలం కేటాయించాలని ఐటీడీఏ ఈఈ చంద్రశేఖర్ ఏఈ బీవీఎస్ ప్రసాద్ తో బుధవారం తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు రాయబారం పంపారు. ఈఈ తో తహశీల్దార్ లు ఫోన్ లో నేరుగా మాట్లాడారు. అనంతరం ఆర్ఐ పద్మావతి తో స్థలం సేకరణ వెంటనే జరగాలని సూచించారు. ఫిబ్రవరి 7 నే గురుకులం ఏర్పాటుకు మండల స్థాయి బృందం సాధ్యాసాధ్యాలను చర్చించి పీఓ రాహుల్ నివేదిక అందించారు. స్థలం సేకరణకు సిద్ధం పడటంతో నియోజక వర్గం మరో ఆశ్రమ గురుకులం ఏర్పాటు కాబోతోంది. నియోజక వర్గం లో దమ్మపేట మండలం పూసుకుంట,అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం పంచాయితీ బండారు గుంపు, రెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం, నడిమి రెడ్డిగూడెం, తిరుములకుంట పంచాయితీ తిరుములకుంట కాలనీ, కన్నాయిగూడెం పంచాయితీ గోగులపుడి, గాండ్లగూడెం పంచాయితీలో ఈ కొండ రెడ్ల ఆవాసాలు ఉన్నాయి.

# ముదిరాజ్ ల కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే .వాకిటి శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కులగణన సర్వే జరిపి ముదిరాజ్ లే అత్యధికం అని అధికారికంగా తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు మరియు ముఖ్య అతిథిగా పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి కి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరియు సంఘం ముఖ్యనాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజ్ ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ ల సంఖ్యను అధికారికంగా ప్రకటించి, రాజకీయాలలో వారి శాతానికి తగ్గట్టు సీట్లను కేటాయిస్తామని తెలియజేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు పెద్ద పీఠ వేస్తున్నది. కావున ముదిరాజ్ సోదరులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను పలు ముదిరాజ్ సభలకు ఒక్క పిలుపుతో వేలాదిగా ముదిరాజ్ లు తరలి రావాలని అన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని,అదిసాధించేందుకు నిరంతరం కృషి చేయాలి: ట్రైబల్ వెల్ఫేర్ డిడి పి.మణెమ్మ

## వంద శాతం ఫలితాలకై ఇష్ట పడి చదవండి: స్పెషల్ ఆఫీసర్, ఏసీఎంఓ రమణయ్య

## ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఏఎస్ కు ప్రత్యేక ధన్యవాదాలు: హెచ్ ఎం జి.భద్రు






**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ ఐఏఎస్ ఆదేశానుసారం పాల్వంచ ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు కెరీర్ గైడెన్స్ ఏ హెచ్ ఎస్ రేగళ్ల తండా,ఏజీహెచ్ఎస్ పాల్వంచ,ఏ హెచ్ ఎస్ పాల్వంచ,ఎస్టి బిహెచ్ పాల్వంచ పాఠశాలలకు నిర్వహించారు.ఇందులో భాగంగా 495 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.పదవ తరగతిలో 100% ఫలితాల సాధనకు విద్యార్థులు లక్ష్య నిర్ధారణకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పదో తరగతి పాసైన తర్వాత ఏ ఏ కోర్సులు ఉన్నాయి అవి విద్యార్థుల భవిష్యత్తుకు ఏ విధంగా ఉపయోగపడతాయి అనే విషయాలను ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వక్తలు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.భద్రు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.మణమ్మ మరియు స్పెషల్ ఆఫీసర్,పిఎంఆర్సి ఏసిఎంఓ రమణయ్య మరియు అతిథులుగా పాల్వంచ తాసిల్దార్ జి.వివేక్, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఎంఇఓ ఎ.శ్రీరామమూర్తి, ఏఓ బి.శంభో శంకర్, మెడికల్ ఆఫీసర్లు ప్రతాప్, ఏ ఎస్ ఓ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ జె ప్రశాంత్ హాజరయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పి మణెమ్మ విద్యార్థులు తమ భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకొనుటకు గాను లక్ష్యాలను నిర్ధారించుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని.అందుకుగాను ముందుగా పదవ తరగతి మొదటి మెట్టు అని,అందరూ మార్కులతో 100% ఫలితాలు సాధించాలని,ఒక గొప్ప లక్ష్యంతో గౌరవ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్ ఈ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాల్సిందిగా ఆదేశించినందువలన ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని మంచి పౌరులుగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకొని తమ జీవితాన్ని గొప్పగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విద్యార్థుల భవిష్యత్తు మరియు కెరీర్ గైడెన్స్ అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ విద్య గురించి టి. బాలు ఎల్ ఎఫ్ ల్ హెచ్ మరియు డి. ఉమాదేవి స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం మరియు ఏ శ్రీరామమూర్తి ఎంఈఓ పాల్వంచ అవగాహన కలిగించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి వ్యక్తిగత లక్ష్యాలు నిర్ధారించుకొని ఆ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె. సుజాత అన్నారు.విద్యార్థులు ఉన్నత విలువలు కలిగి ఉండి విద్యలో చక్కటి నైపుణ్యాలు పొంది ఐఏఎస్ ఐపీఎస్ గ్రూప్ సర్వీస్ ఉద్యోగాలు సాధించుటకు వివిధ పోటీ పరీక్షలు రాసి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని వివరిస్తూ ఆయా పోటీ పరీక్షల వివిధ దశల గురించి పూర్తిగా వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్ధారించుకొని మంచి జీవితాన్ని గడపాలని సూచించారు.విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్లో బైపీసీ చదివి డాక్టర్ వృత్తిని స్వీకరించి ప్రజలకు సేవ చేయాలని ఇది ఎంతో గౌరవప్రదమైన వృత్తి అని ఎంబిబిఎస్ చదవడానికి ఉండవలసిన అర్హతలు మరియు ఇంటర్మీడియట్ బైపిసి చదివిన వారికి గల వివిధ అవకాశాలను డాక్టర్ టీ ప్రతాప్ మెడికల్ ఆఫీసర్ వివరించారు. విద్యార్థులు ఇంటర్ బైపీసీ చదివిన తర్వాత వ్యవసాయ కోర్సులు ఏమేమి ఉన్నాయి వాటికి ఏఏ పరీక్షలు రాయాలి మొదలగు విషయాలను ఏ ఓ శంభో శంకర్ వివరించారు. విద్యార్థులు నైతిక విలువలు క్రమశిక్షణ కలిగి ఉండి తగిన లక్ష్యాలను నిర్ధారించుకుని ఆ లక్ష్యాల సాధనకు కష్టపడి చదివి ఆ లక్ష్యాలను సాధించాలని యం వెంకటేశ్వర్లు స్టాటిస్టికల్ ఆఫీసర్ వివరించారు.పదవ తరగతి పాసైన తర్వాత చదవవలసిన వివిధ కోర్సులు ఐటిఐ వ్యవసాయ కోర్సులు మరియు ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ మొదలగు కోర్సులను గురించి వివరించి గ్రూపు పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో జూనియర్ అసిస్టెంట్ తాసిల్దార్ జె ప్రశాంత్ వివరించారు. ఈ కెరీయర్ గైడెన్స్ కార్యక్రమాన్ని అన్ని ఆశ్రమ పాఠశాలలో అన్ని శాఖల అధికారుల ద్వారా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్నా ప్రాజెక్ట అధికారి బి రాహుల్ ఐఏఎస్ కు ప్రత్యేక ధన్యవాదాలు.మరియు ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు వివిధ శాఖల అధికారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. భద్రు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఎస్ పాల్వంచ,ఏ జి హెచ్ ఎస్ పాల్వంచ,ఏ హెచ్ ఎస్ రేగళ్ల తండా,ఎస్ టి బి హచ్ పాల్వంచ విద్యార్థినీ విద్యార్థులు మరియు ఈ నాలుగు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్**



మార్చి 5 కమిషనర్ చాంబర్ ఎదుట పురుగుల మందు తాగిన మాధవి అనే ఉద్యోగిని పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పని చేస్తున్నపుడు మాదవిని కావాలనే అకారణంగా సస్పెండ్ చేసారని మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం ఆర్ఐగా పని చేసిన సుదాకర్ తనని లైంగికంగా వేదించే వాడని ఆరోపించిన గతంలో అధికారులు పిర్యాదు చేసిన మాదవి ఆర్ఐ సుధాకర్ వేదింపులు తాట్టుకోలేక 2019 పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన మాదవి సుధాకర్ పై కేసు పెట్టిందని కావాలనే ఆసిస్టెంట్ కమీషనర్ తో కలిసి మాదవిని సస్పెండ్ చేశారని ఆరోపించిన మాదవి గత నాలుగు రోజులు గా కమిషనర్ ను కలిసేందుకు ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకోవడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన మాధవి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

# భద్రాచలం ఏరియా ఆస్పత్రిపై పెట్రోలు బాంబు దాడి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్: తెలంగాణలో సంచలన ఘటన చోటుచేసుకుంది. భద్రాచలం ఏరియా ఆస్పత్రిపై గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ బాంబులతో విరుచుకుపడ్డారు. సూపరింటెండెంట్ టార్గెట్‌గా చేసుకుని ఆయన ఛాంబర్‌పై పెట్రో బాంబులు విసిరారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆస్పత్రిలోని రోగులు బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# చివరి దశకు చేరుకున్న ప్రణయ్ హత్య కేసు విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 5

ఈ నెల 10 న తుది తీర్పు వెల్లడించనున్న రెండవ అదనపు సెషన్స్ కోర్టు / ఎస్సీ ఎస్టీ కోర్ట్.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడ కు చెందిన ప్రణయ్ హత్యకేసు... 2018 సెప్టెంబర్ 14న హత్యకు గురైన ప్రణయ్. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను హత్య చేయించిన మారుతి రావు. ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి పిర్యాదు మేరకు మారుతిరావుతో సహా మొత్తం ఎనిమిది నిందితులపై కేసు నమోదు చేసిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు. కేసు విచారణ నడుస్తుండగానే ఆత్మహత్యకు పాల్పడ్డ ఏ1 నిందితుడు మారుతీరావు. తుది తీర్పుపై ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రణయ్ కుటుంబ సభ్యులు.

# ఏసీబీకి చిక్కిన కోరుట్ల ఎస్ శంకరయ్య



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ మార్చి 5

5 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసిబి డీఎస్పీ రమణ మూర్తి. పేకాట ఆడుతూ పట్టుబడ్డ 8 మందిని పట్టుకుని కేసు నమోదు చేస్తానని తెలపడంతో 5 వేల రూపాయలు లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

## రెండో ప్రాధాన్యత ఓట్లతో బిజెపి అభ్యర్థి గెలుపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 5

కౌంటింగ్ హాల్ నుంచి వెళ్లిపోయిన నరేందర్‌రెడ్డి కరీంనగర్ టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ కైవసం

# రైతు సంఘం మండల మహాసభ కమిటీ ఎన్నిక



నివాస్ న్యూస్ ప్రతినిధి బొమ్మలరామారం : తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ కమిటీ ఎన్నిక మంగళవారం మండల కేంద్రంలో జరిగింది.రైతు మండల మహా సభలో ఏకగ్రీవంగా మండల రైతు సంఘం అధ్యక్షులు ఎనగల్ల రాజప్ప ,ఉపాధ్యక్షులు ధీరవత్ విట్టల్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుర్రం పద్మా రెడ్డి ,సహాయ కార్యదర్శి కూర వెంకటేష్ ,ఈ ఎన్నిక రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొల్లూరు రాజయ్య, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలాగని సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా జిక్కా దయాకర్ రెడ్డి, మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల రైతు సంఘం అధ్యక్షులు ఎనగల్ల రాజప్ప మాట్లాడుతూ%ె% ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని, రైతు లేనిదే రాజ్యం లేదని అన్నారు. మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం నిరంతరం కష్టపడతానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల బాధలు తీరుస్తానని తెలిపారు.

# అమెరికాలో కాల్పులు రంగారెడ్డి జిల్లా విద్యార్థి మృతి



రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 5

విద్యార్థి గంప ప్రవీణ్‌ను అమెరికాలో గన్‌తో కాల్చిచంపిన దుండగులు అమెరికాలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతూ పార్ట్ టైం జాబ్ చేస్తున్న ప్రవీణ్ ప్రవీణ్‌ది రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రం

# ఉద్యోగ విరమణ చేసిన పులి చిన పెంటయ్య రెడ్డిని సత్కరించిన 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు



గాజువాక, నివాస్ న్యూస్, మార్చి 5

ఇటీవల విశాఖ ఉక్కు కర్మాగారం నుండి తన ఉద్యోగం నుండి విరమణ తీసుకున్న నెల్లి ముక్కు వాస్తవ్యులు తమ కుటుంబ సభ్యులు అయిన పులి చిన పెంటయ్య రెడ్డి దంపతులను ఈ రోజు 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి వారి కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించాడు జరిగింది ఈ సందర్భములో వారు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆనందముగా,ఆరోగ్యవంతంగా ఉండాలని అభిలాష వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో పిట్ట కుంచారావు, జె ఏ స్వామి, పులి సీతా మహాలక్ష్మి, పులి చందు పాల్గొన్నారు.

# ఆశీర్వదించిన సీనియర్ జర్నలిస్టులు



సిద్దిపేట జిల్లా మార్చి 5 న్యూస్

ఈరోజు సిద్దిపేట జిల్లా కొండాపూర్ గ్రామం భూక్య సునీత మోహన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారి అన్న జాటోత్ కమల చందు కూతురు నికిత సతీష్ నూతన దంపుతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారి లో జాటోత్ కిషన్ నాయక్ గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయ కర్త కార్పొరేటర్ లావుడియా రవి నాయక్. బానోత్ వెంకట్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు. భూక్య జంపా నాయక్. సీనియర్ జర్నలిస్టు లావుడియా రాజు నాయక్. భూక్య సాంబు నాయక్ భూక్య రాజు నాయక్ బిల్డర్ వాంకుడోత్ వినోద్ నాయక్. బోడ రాజేందర్. కరంతోట్ తిరుపతి. లకావత్ సుమన్ పాడియా రవి బిట్టు బిక్షపతి తదితరులు ఆశీర్వదించారు.

# సూర్యాపేటలో ఇద్దరు గిర్దవార్ లు సస్పెండ్




నివాస్ న్యూస్ ప్రతినిధి

సూర్యాపేట : మోతే తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసినందుకు గాను ఇద్దరు గిర్దవార్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోతే మండల గిర్దవార్ గా విధులు నిర్వహిస్తున్న జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా పేర్లు ఉన్నట్లు సృష్టించి ధరణి లో మిస్సింగ్ సర్వే నెంబర్లు కింద 11 దరఖాస్తులు చేపించి భూమి ఉన్నట్టు తప్పుడు ధ్రువీకరణ చేసి పంపించటం జరిగిందని అన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలెక్టర్ మోతే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి రికార్డులు పరిశీలించి ట్యాంపరింగ్ చేయటం జరిగిందని నిర్ధారించడమైనది. పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించిన మోతే మండల గిర్ధవార్లు జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీ లను సస్పెండ్ చేస్తున్నట్లు, అలాగే తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మలక్‌పేట శిరీష హత్య కేసులో ట్విస్ట్

## అక్క కోసమే భార్యను చంపిన భర్త వినయ్ కుమార్

## అక్క మాట వినకుండా ఎదురు తిరుగుతుందని హత్య చేసిన వినయ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 5

శిరీషకు మత్తుమందు ఇచ్చి హత్య చేసిన వినయ్ స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి భార్యను హత్య చేసిన వినయ్ శిరీష గుండెపోటుతో చనిపోయిందని మేనమామకు తెలిపిన వినయ్ మృతదేహాన్ని అక్కడే ఉంచాలని చెప్పిన మేనమామ శిరీష మేనమామ వచ్చేంతలోగా డెడ్ బాడీని తరలించిన వినయ్ సీసీ కెమెరాల ద్వారా అంబులెన్స్ ని ట్రేస్ చేసి పట్టుకున్న మేనమామ పోలీసులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని దోమలు పెంట వద్ద పట్టుకున్న మేనమామ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించగా హత్య చేసినట్లు నిర్ధారణ వినేయతో పాటు సోదరిని అరెస్టు చేసిన పోలీసులు.



# సుప్రీంకోర్టు ఆదేశానుసారం పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు నెలకు తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలిఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ!





గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 5

పదవీవిరమణ చేసిన ఉద్యోగులు చాలీచాలని పెన్షన్లతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుందని 2022వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి పదవీవిరమణ చేసిన ప్రతీ ఉద్యోగికి,కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు,విశాఖ ఉక్కు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ 75వ వార్డు పరిధిలో ఉన్న పెదగంట్యాడ ఉక్కు కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్ లో ఆల్ రిటైర్డ్ పర్సన్ పెన్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా జాతీయ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో పెన్షన్ దారులను ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్యువల్ పెన్షన్ స్కీమ్(ఈపీఎస్)వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలు మినిమం పెన్షన్ వస్తుందని,మూపై నుంచి ముపై ఐదు సంవత్సరాల పాటు సర్వీస్ చేసిన చాలీచాలని పెన్షన్లతో కార్మికులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,తక్షణమే భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు 04-11-2022వ సంవత్సరంలో తీర్పునిచ్చినా సరే కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని,కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం,ఉక్కు యాజమాన్యం స్పందించి పదవీవిరమణ చేసిన ప్రతీ కార్మికుడికి మినిమం తొమ్మిది వేల రూపాయల పెన్షన్, డీఏ ఇవ్వాలని,భార్యాభర్తలు ఇరువురికీ మెడికల్ సదుపాయాన్ని కల్పించి..రైస్ కార్డు మంజూరు చేయాలని,అంతేకాకుండా స్టీల్ ప్లాంట్ లో పాత పద్ధతిలోనే భార్యాభర్తలకు రెండు వేల ఆరు వందల రూపాయల మెడికల్ స్కీంను కొనసాగించాలని పిలుపునిచ్చారు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే దీనబందు మాట్లాడుతూ కార్మికులకు మరింత ఉన్నతమైన పెన్షన్ స్కీమ్ కొరకు ఈనెల పద్దెనిమిదవ తేదీన ఎన్ఏడీ కొత్త రోడ్డు వద్దనున్న ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్)ఆఫీసు వద్ద ఉదయ ఎనిమిది గంటలకు నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,పెన్సనర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు,సీఐటీయూ పెదగంట్యాడ శాఖ అధ్యక్షులు,పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కణితి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిట్ట గురునాథరెడ్డి,నమ్మి అప్పలనాయుడు,కాకినాడ పెంటారావు,శేశెట్టి అప్పారావు,నడుపూరు వెంకట్రావు,ఎన్వీ రమణ,ఎన్ అప్పలనాయుడు,కాకినాడ సింహాచలం, చిన్న,ద్వారపూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎం ఎల్ ఏ కి మరియు గాజువాక వైస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ వారు కి వైయస్సార్సిపి పార్టీ పదవులకు కొరకు దరఖాస్తు అందజేత

కూర్మన్నపాలెం, నివాస్ న్యూస్, మార్చి 5

జీవీఎంసీ 86 - 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నియోజకవర్గ 87 వార్డ్ పరిధిలో పలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల కోసం దరఖాస్తులను ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మరియు మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మరియు గాజువాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి కలిసి పార్టీ పదవుల కోసం దరఖాస్తు పత్రాలు ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి బలోపేత్తను కి యువత అన్ని వర్గాల నుంచి పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి వారికి పదవులు అందజేసే విషయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరామని అని గాజువాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న



వారు వైఎస్ఆర్సిపి సీనియర్ 86 87 వార్డు నాయకులు, ఎన్నిటి రమణ , దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, ఎన్ శ్రీనివాస్,బండారు గణేష్, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ఎస్పీ స్టేజ్ టు ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి..



సూర్యాపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి ఎస్సార్ ఎస్పీ స్టేజ్ టు ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గ లోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నుండి ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇరిగేషన్ అధికారులు, రేవెన్యు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పగలు, రాత్రి సమయాలలో కూడా కాలువల వెంట తిరుగుతూ పరిశీలించాలని, కొందరు రైతులు కాలువల వెంట మోటార్లతో నీటిని వృధా చేస్తున్నారని అటువంటి పరిశీలించి అరికట్టాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఇల్లీగల్ గా లైన్లకు కరెంటు వైర్లు తగిలించి మోటార్లతో నీటిని తోడివేస్తారని విద్యుత్ శాఖ అధికారులు కూడా కరెంటు లైన్ల వెంట పరిశీలిస్తూ తగిలిచ్చిన వైర్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు ప్రతిరోజు నీటి వినియోగాన్ని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ అధికారులు రానున్న పది రోజులు జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ శివధర్మతేజ, డిసి ప్రేమ్చంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సత్యనారాయణ , వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రేడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఇస్లాంపూర మక్కా మసీద్ ఆవరణలో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జామే మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు,,,




నివాస్ న్యూస్ ప్రతినిధి,మార్చ్ 5

హుజరాబాద్ పట్టణంలోఈరోజు సాయంత్రం రంజాన్ ఇఫ్తార్ విందు మక్కా మసీద్ ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ తో పాటు సయ్యద్ సలీం సయ్యద్ అబ్దుల్లా మహమ్మద్ బాసుమియా మహమ్మద్ మదార్ మహమ్మద్ బ్రదర్ మహమ్మద్ సోహెల్ తో పాటు ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒక నెల రంజాన్ నెలలో ముస్లిం సోదరులు అందరూ ఉపవాసాలు ఉంటారు ఐదు పూటలా నమాజు తో పాటు ఖురాన్ చదువుతూ ఉంటూ చాలామంది ముస్లిం సోదరులు మసీదులలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఉంటారు ఉదయం పూట నాలుగు గంటలకు సహర్ చేస్తారు సాయంత్రం 6:30 గంటలకు ఇఫ్తార్ ఉపవాసం విడిచినప్పుడు ఖర్జూర ద్రాక్ష పండు అరటిపండు దోసకాయ అనారాజ్ ధాన్య పండు కర్బూజ్ తర్బూజ్ ఇలాంటి పండ్లు తిని నీళ్లు తాగి ఉపవాసం విడుచుతారు ఈ ఒక్క రంజాన్ మాసం నెలలో ఇఫ్తార్ విందులో హిందూ ముస్లింలు భాయ్ భాయ్ గంగా జమున తహసిప్ పాటిస్తారు ఒకరోజు ముందే ఇస్లాం నగర్ కు చెందిన ముస్లిం సోదరులకు హుజురాబాద్ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అందరూ ముస్లిం సోదరులకు భోజన కార్యక్రమం కాకతీయ కాలేజ్ ఆవరణంలో మక్కా మసీద్ ముస్లిం సోదరులు వీరు అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు

అని దీనిలో కొన్ని వందల మంది ముస్లిం సోదరులు ఈ భోజన కార్యక్రమం లో పాల్గొన్నారు అని హుజురాబాద్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీమ్ సయ్యద్ సలీం తెలిపారు

# తెలంగాణలో కాషాయ ఘోష..!

## ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో బీజేపీ జైత్రయాత్ర!

## కిషన్ రెడ్డి సారథ్యంతో బీజేపీ భవిష్యత్ విజయం ఖాయం -

## పిట్టా శ్రీనివాసరెడ్డి హైకోర్ట్ సుప్రీంకోర్టు న్యాయవాది





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 5

తెలంగాణలో ముగిసిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డి ఘన విజయం సాధించడం పట్ల బీజేపీ లీగల్ సెల్ నాయకులు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల అంకితభావం, నాయకుల ఐక్యత, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నేతృత్వంలో బీజేపీ అఖండ విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో గెలిచిన బీజేపీ, తెలంగాణ రాజకీయాల్లో కాషాయ జెండా రెపరెపలాడించిందని పేర్కొన్నారు.

"కృషి ఉంటే నిష్ఫలం యేమి?
కమలం వికసించదా కాలమున?"

దేశవ్యాప్తంగా బీజేపీ విజయపథాన్ని పదిలపరుస్తున్న కార్యకర్తలు, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు అహర్నిశలు శ్రమించి ఈ విజయం సాధించారని పిట్టా శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కి ఈ విజయం తెలంగాణ ప్రజల ఇచ్చిన కానుక అని అభివర్ణించారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారం దిశగా అడుగులు!

తెలంగాణలో బీజేపీకి విశ్వసనీయత పెరుగుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా మరింత బలంగా రెపరెపలాడబోతోందని అఖిల భారతీయ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు నమ్మకమైన వేదిక లేదని, టీఆర్ఎస్ (బీఆర్ఎస్) భూస్థాపితమైందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఘాటైన వ్యాఖ్యానించారు.

"సత్యమైన మేటి సూత్రమయా
సద్గుణముగల వారికె యోగమయా?"

తెలంగాణ ప్రజలు భవిష్యత్ పట్ల మెలకువతో ఉండాలని, తమ ఓటు శక్తిని వినియోగించుకొని బీజేపీని అధికారంలోకి తెచ్చే సమయం ఆసన్నమైందని యూనియన్ అభిప్రాయపడింది.

ఆయోధ్య రామమందిరం – మోడీ కారణజన్ముడు!

రామమందిర పునర్నిర్మాణం ద్వారా దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నరేంద్ర మోడీ కారణజన్ముడని పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. కరోనా సమయంలో ఉచిత టీకాల పంపిణీతో ప్రపంచ దేశాలకు మార్గదర్శకుడైన మోడీ విశ్వగురువుగా నిలిచారని ఆయన వ్యాఖ్యానించారు.

"అన్నదానము అమృత వాక్కు
అభిమానం మానవత మూర్తి!"

తెలంగాణలో బీజేపీ ప్రభావం పెరుగుతుండటమే కాకుండా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టడం ఖాయమని పిట్టా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణలో కాషాయ ఉరుములు

కిషన్ రెడ్డి నేతృత్వంలో కొత్త చరిత్ర పలకలు:

ఈ విజయాన్ని మరింత వృద్ధిచేయాలని, తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోడీ చేస్తున్న కృషిని కొనసాగిస్తూ బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానాన్ని అధిరోహించబోతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.తెలంగాణకు కమల శకము దగ్గర్లోనే ఉందని చుంచు కుమార్ జోస్యం చెప్పారు.

# యువత క్షణం మత్తు కోసం జీవితాలు కోల్పోవద్దు..



నివాస్ న్యూస్ ప్రతినిధి సూర్యాపేట : యువత క్షణం మత్తు కోసం జీవితాలు కోల్పోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం జిల్లా మహిళా , శిశు , దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ మీటింగ్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన్) లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశం, సమాజం అభివృద్ధి లో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి మాదకద్రవ్యాలనుండి మీరు, మీ స్నేహితులు, మీ బంధువులు దూరంగా ఉండి సమాజం,దేశం అభివృద్ధి చెంది ప్రజలందరు సంతోషంగా జీవించాలని ఆకాక్షించారు. ఎవరైనా యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారి జీవితంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని అన్నారు.డాక్టర్ లు సమాజాన్ని కాపాడే వృత్తి లో ఉన్నందున మీ ద్వారా మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను ప్రజలకు ఎక్కువ అవగాహన పర్చాలని సూచించారు. మనమందరం కలిసి సూర్యాపేటను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని తెలిపారు.తదుపరి విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్య రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, డి యం హెచ్ ఓ కోటాచలం, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జయలత, సూపరిటీడెంట్ సత్యనారాయణ,సి ఐ రామకృష్ణ,ఎక్సైజ్ ఎస్ ఐ రామకృష్ణ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనతో సామాజిక న్యాయం.

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 5



ముదిరాజ్ లకు పెరగనున్న రాజకీయ అవకాశాలు. ఈ అవకాశాన్ని ముదిరాజ్ బిడ్డలు అందిపుచ్చుకోవాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు.. రాహుల్ గాంధీ .ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సాధ్యమైంది. ముదిరాజులమంతా కాంగ్రెస్ కు రుణపడి ఉంటాం.. త్వరలో లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ... నీలం మధు ముదిరాజ్.. శంషాబాద్ లో ముదిరాజ్ కృతజ్ఞత సభ. ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం మరియు కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రపటానికి పాలాభిషేకం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ బీసీ కులగణనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తొండుపల్లి – శంషాబాద్ పరిధిలోని ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. బీసీ కులగణన తో బీసీలలో ముదిరాజ్ లు అగ్రభాగంలో ఉన్నారని తెలిపారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. దీంతో మన జాతి బిడ్డలకు రాజకీయంగా మంచి రోజులు రానున్నాయని సరికొత్త నాయకులు పుట్టుక రావడానికి ఇది సదవకాశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ మహత్తర నిర్ణయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ సహాయం తో ఇప్పటికే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణనతో మన జాతికి లభించే ప్రాధాన్యాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మనకి సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముదిరాజ్ బిడ్డలంతా కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మాకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. బీసీ కులగలను చేపట్టి బీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాదిమంది బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన వేదిక మీదుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, అందే బాబన్న, గుండ్లపల్లి శ్రీనివాస్, మిద్దెల సంతోష్, జగన్మోహన్,వెంకటేశ్, డీఎల్ పాండు, లాలాపేట లల్లు,నీలకంఠ, వెంకటేశ్, తలారి మల్లేష్, మర్రి ప్రభాకర్, ముల కనకయ్య,బలుగారి నర్సింలు,నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

నివాస్ న్యూస్ ప్రతినిధి



పెద్దవూర : విద్యార్థుల ఆరోగ్యంపట్ల అలసత్వం వహిస్తే సాహించేది లేదని కఠిన చర్యలు తీసుంటామని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ కుమార్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్బంగా వసతి గృహం లోని గదులు, వంట గది, తరగతిగదులు చూశారు.విద్యార్థిలతో మాట్లాడి, భోజనం నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగది ఏళ్లపుడు పరిశుభ్రతగా ఉంచుకోవాలని తెలిపారు.వేసవిలో విద్యార్థులు ఎలాంటి చిన్న అస్వస్థతకు తావు ఇవ్వకుండా చూడాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 32 గిరిజన విద్యాలయాలు 163 గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన మెనూ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నూతన నేను విధానం ద్వారా పిల్లలకు చక్కటి పోషక పదార్థాలు అందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 50శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ పెంచడం ద్వారా విద్యార్థులకు పాలు రాగి బూస్ట్ ఫ్రూట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనంతోపాటు రెండు రకాల కూరలు,స్నాక్స్ రాత్రి డిన్నర్ లో రెండు కూరలు, ప్రతి బుధవారం,ఆదివారం మటన్ లేదా చికెన్ విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వంట చేసే సిబ్బంది మనస్తత్వం సరిగా ఉండి వంట చేయాలన్నారు.ఒకవేళ అన్ని సరుకులు అందించిన కొంత సరిగా లేకపోతే విద్యార్థుల అందవలసిన పోషకాలు కోల్పోతారన్నారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడాలని ప్రతి సంక్షేమ వసతి గృహానికి ఒక ఏఎన్ఎం ను నియమాకం చేసినట్లు తెలిపారు. వీరు విద్యార్థి ఎలాంటి అనారోగ్యానికి గురి అయిన ఫస్ట్ ఎయిడ్ అందించే వార్ గా ఉంటారన్నారు. సంక్షేమ వసతి గృహాలు బిల్డింగులు కొన్ని గ్యాప్స్ ద్వారా నిర్మాణం జరగని వాటికి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో క్రమశిక్షణ కలిగిన విద్య తోపాటు మంచి భోజనం ఆరోగ్యాన్ని కల్పించి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పై విషయాల పట్ల అధికారులు గానీ సిబ్బంది గాని ఏమాత్రం నిర్లక్ష్యం వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతకంటే ముందుగా బాలికల సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల బెడ్స్ ను, వంట గదులను , స్టాక్ రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ ప్రాంతీయ కోఆర్డినేటర్ బలరాం నాయక్, ఏటీడీఓ శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ బాలికలవార్డెన్ అహల్య , ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలకృష్ణ వంట సిబ్బంది తదితరులున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి




భువనగిరి : మహిళాలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆటల పోటీలను కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మహిళా క్రీడోత్సవాలను ప్రారంభించి మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడలలో కూడా పాల్గొని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వము, మనసు ఏకగ్రత కలిగి ఉండాలని, అన్నీ రంగాలలో ముందుండాలన్నారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పని ఒత్తిడి తగ్గించుకోవచ్చని అందరూ కూడా క్రీడలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ (లోకల్ బాడీ) మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని మహిళాలు క్రీడలలో కూడా ముందుండాలని కోరారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కె ధనంజనేయులు మాట్లాడుతూ మహిళలు క్రీడా స్ఫూర్తి తో మానసికంగా, శరీరకంగా ఎదిగి మన జీవితము లో ఎన్నో రకాల సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. మార్చ్ 5వ తేదీ నుంచి ఏడవ తేది వరకు క్రీడలు జిల్లా కల్లెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో టెన్నికయిట్, షటిల్ ,చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్, లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్, మ్యూజికల్ బాల్, గ్లాస్ పిరమిడ్ , సింగింగ్ / మ్యూజికల్ చైర్ మొదలగు క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు యువజన క్రీడల శాఖ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, యదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి దేవాదాయశాఖ ఈఓ భాస్కర్ రావు , స్టేట్ ట్రెజరీ / జెఎసి చైర్మన్ ఉపేందర్ రెడ్డి , స్టేట్ గేజిటెడ్ అఫ్ఫిసర్స్ అసోసెషన్ ప్రెసిడెంట్ జగన్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ దశరథ రెడ్డి , వివిద పాటశాలల ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ , అన్ని రకాల ప్రభుత్వ శాఖలకు సంభందించిన మహిళలు 500 మంది పాల్గొన్నారు.

# భూగర్భంలో మెట్రో స్టేషన్ - విజయవాడ స్పీడందుకున్న పనులు

**కీలక ప్రాంతాల్లో భూ సేకరణకు ప్లాన్**
**రెండు కారిడార్లుగా విజయవాడ మెట్రో**
**34 ప్రాంతాల్లో మెట్రో స్టేషన్ల నిర్మాణం**
**91 ఎకరాల భూ సేకరణకు ప్రతిపాదనలు**
**మెట్రో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 11వేల కోట్లు**
**భూ సేకరణ వ్యయం 1152 కోట్లు**
**విజయవాడ సిటీలో 4.12 ఎకరాల సేకరణ**
**గన్నవరం సమీపంలో మెట్రో కోచ్ డిపో**



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్టీఆర్ జిల్లా పరిధిలో, విజయవాడ సిటీలో భూసేకరణకు అంచనాలు సిద్ధం చేశారు. ఏ ప్రాంతంలో ఎంత భూమి అవసరం అనేది అధికారులు ఖరారు చేశారు. ఈ మెట్రో ప్రాజెక్టులో రెండు కారిడార్లున్నాయి. పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఒక కారిడార్.. కాగా, పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు రెండో కారిడార్‌గా తొలిదశలో మెట్రో నిర్మాణం జరగనుంది.

సర్వే నెంబర్ల వారీగా వివరాల సేకరణ..

మెట్రో రైల్ కోసం ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రధాన ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎంతెంత భూమి అవసరమనేది రెవెన్యూ అధికారులు గుర్తించారు. వార్డు, సర్వే నెంబర్ల వారీగా వివరాలను తేల్చారు. నగరంలోని పటమట, మొగల్రాజపురం, మాచవరం, గుణదలతో పాటు విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడు, నిడమానూరు, ఎనికేపాడులో మెట్రో స్టేషన్ల ఏర్పాటు కోసం భూసేకరణ చేయనున్నారు.

34 ప్రాంతాల్లో మెట్రో స్టేషన్లు..

పీఎన్‌బీఎస్-గన్నవరం కారిడార్ 26 కిలో మీటర్లు, పీఎన్‌బీఎస్-పెనమలూరు కారిడార్ 12.5 కిలో మీటర్ల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. రెండు జిల్లాల్లో కలిపి సుమారుగా 91 ఎకరాలు సేకరించనున్నారు. మెట్రో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ?11వేల కోట్లు కాగా, భూసేకరణ వ్యయం ?1,152 కోట్లు అని కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అంచనా వేసింది. ఈ రెండు కారిడార్లలో 34 ప్రాంతాల్లో స్టేషన్లు నిర్మించనున్నారు. ఇందులో ఎన్టీఆర్ జిల్లాలో 20 స్టేషన్లు, కృష్ణా జిల్లా పరిధిలో 14స్టేషన్లు ఉన్నాయి. ఇందుకు గాను రెండు జిల్లాల రెవెన్యూ యంత్రాంగానికి మెట్రో కార్పొరేషన్ నివేదికలు సమర్పించింది.

విజయవాడ నగరంలో 4.12 ఎకరాలు

మెట్రో స్టేషన్ల ఏర్పాటు కోసం విజయవాడ నగర పరిధిలోని పలు కీలక ప్రాంతాల్లో 4.12 ఎకరాల భూమి సేకరించనున్నారు. ఇందులో 8, 9, 10, 11, 16 రెవెన్యూ వార్డుల్లోని 31కి పైగా సర్వే నెంబర్ల పరిధిలో భూమి సేకరించనున్నారు. బందరు, ఏలూరు రోడ్లను ఆనుకుని 12చదరపు గజాల నుంచి వెయ్యి చదరపు గజాల మధ్యలోనే ఎక్కువ ప్రాంతాల్లో భూసేకరణ చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడు, నిడమానూరు, ఎనికేపాడులో కలిపి మొత్తం 1.28 ఎకరాల భూ సేకరణకు కసరత్తు మొదలైంది.

ఒక్కో స్టేషన్ నిర్మాణానికి ?25 కోట్లు

మెట్రో ప్రాజెక్టు తొలి దశ నిర్మాణంలో మొత్తం 34 స్టేషన్లు నిర్మించనుండగా ఒక్కో స్టేషన్ నిర్మాణానికి ?25 కోట్ల వరకూ ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలో భూగర్భంలో మూడు కిలోమీటర్లు మెట్రోలైన్ నిర్మించనుండగా ఇక్కడే ఒక మెట్రో స్టేషన్ కూడా ఉంటుంది. విజయవాడ, రూరల్ మండలంలో మినహా ఎక్కువ శాతం కృష్ణా జిల్లా పరిధిలోనే భూసేకరణ చేపట్టాల్సి ఉంది. గన్నవరం సమీపంలోనే మెట్రో కోచ్ డిపో నిర్మాణం కోసం 50 ఎకరాలకు పైగా భూసేకరణ చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

# జగన్ ప్రతిపక్ష హోదాపై స్పందించిన స్పీకర్ - 'ఆయణ్ని క్షమించి వదిలేస్తున్నా'



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రతిపక్ష హోదాపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టుకు కూడా వెళ్లారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా తనను ప్రకటించేలా ఆదేశించాలని కోర్టులో ఆయన పిటిషన్ వేశారని చెప్పారు. ఇందులో సభాపతిని, శాసన వ్యవహారాల మంత్రిని ప్రతివాదులుగా చేర్చారని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు తాను వేచి చూద్దామని అనుకున్నట్లు వివరించారు. కానీ ఇటీవల కాలంలో జగన్, వైఎస్సార్సీపీ నేతల వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా జగన్‌కు ప్రతిపక్ష హోదాపై సభలో స్పీకర్ ప్రకటన చేశారు.

స్పీకర్‌కు హైకోర్టు సమన్లు జారీచేసిందని కూడా వార్తలు వస్తున్నాయని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. జగన్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందో లేదో ఇంకా నిర్ధారణ జరగలేదన్నారు. కానీ ఆయన నిరాధార ఆరోపణలతోనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. జగన్ చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారితీస్తున్నాయని చెప్పారు. అందుకే తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు నిర్ణయించినట్లు వివరించారు.

"లోక్‌సభలో టీడీపీ నేత ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారనేది అవాస్తవం. నాడు లోక్‌సభలో టీడీపీ గ్రూపు నేత నాయకుడిగానే గుర్తించారు. ఏమీ తేలకముందే ప్రతిపక్ష హోదాపై జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఎంతటి వారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వెళ్తున్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా" - అయ్యన్నపాత్రుడు, స్పీకర్

'అభియోగాలు, బెదిరింపులతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాకు గతేడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హోదా గురించి ఆయనకు అన్నీ తెలుసని మాట్లాడుతున్నారు. అన్నీ తెలిసే వివాదం చేస్తున్నారు. ఈ ధోరణి ఇలానే కొనసాగితే ఏం చర్య తీసుకోవాలనేది నిర్ణయిస్తా. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే సరైన సంఖ్యాబలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ఇది రాదు. కనీసం 10 శాతం సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే నిబంధనను జగనే గతంలో సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసి కూడా జగన్ చేసిన సంధి ప్రేలాపలనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నానని' అయ్యన్న వ్యాఖ్యానించారు.

సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలని అయ్యన్న సూచించారు. అసెంబ్లీకి రాకుంటే తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారని ప్రశ్నించారు. ఇవన్నీ గ్రహించి శాసనసభకు రావాలని వైఎస్సార్సీపీ సభ్యులను కోరుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై సభా సంఘానికి నివేదించాలని స్పీకర్ను లోకేశ్, నాదెండ్ల మనోహర్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు. దీనిపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్న పేర్కొన్నారు.

# ఆ ఖర్చంతా విజయసాయి రెడ్డి కుమార్తె కంపెనీ నుంచి రాబట్టాలి : హైకోర్టు ఆదేశం




అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి భీమిలీ బీచ్ వద్ద సీఆర్జడ్ నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మించిన విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ కంపెనీపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించింది. కేవలం పైకి కనిపించే ప్రహరీని మాత్రమే తొలగించి ఇసుక కింద ఉన్న 588 మీటర్ల పొడవు, ఆరు అడుగుల లోతున్న బలమైన పునాదిని వదిలేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఈ విచారణలో గోడకు సంబంధించిన పునాదులు ఇసుక కింద ఉన్నాయని కోర్టుకు తెలిపిన మూర్తి యాదవ్ గతంలో నియమించిన కమిటీ నివేదికలో ఈ విషయన్ని చెప్పలేదని వివరించారు. అక్కడ పునాదులు ఉన్నట్టు నివేదికలో పొందుపర్చకపోవడంపై కోర్టు మండిపడింది. గోడ నిర్మాణం వల్ల జరిగిన నష్టంపై అధ్యయనం చేసేందుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. గోడ కూల్చివేతకు అయిన ఖర్చు, నిర్మాణంతో పర్యావరణానికి జరిగిన నష్టాన్ని నేహారెడ్డి కంపెనీ నుంచి రాబట్టాలని ఆదేశించింది. మరో వైపు భీమిలి సమీపంలో రెస్టోబార్లను అక్రమంగా నిర్వహిస్తున్నారని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు సమగ్ర సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్‌రెడ్డి, కుమార్తె నేహా రెడ్డి భాగస్వామ్యంగా ఉన్న అవ్యాన్ రియల్టర్స్ భీమిలి-భోగాపురం బీచ్ రోడ్డులో కొంత కాలం కిందట విలువైన స్థలాలు కొనుగోలు చేసింది. మొదట కొందరు బినామీల పేరుతో స్థలాలు కొనుగోలు చేసి, ఆ తర్వాత అవ్యాన్ రియల్టర్స్ పేరుపైకి బదలాయించుకున్నారు. భీమునిపట్నంలో అవ్యాన్ పేరిట భూములు సొంతం చేసుకున్నారు. కొంత స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేశారు. సీఆర్‌జెడ్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు దర్జాగా తెర తీశారు. రౌడీ మూకల పహారాలో ఇసుక తిన్నెలు ధ్వంసం చేసి, గ్రావెల్‌తో పూడ్చి కాంక్రీట్తో నిర్మాణాలు సాగించిన విషయం తెలిసిందే.

# ఏపీ శాసనమండలి సమావేశాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి : ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిస్తున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల రాజీనామాల వ్యవహారంపై శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ సాగింది. వీసీలను బలవంతంగా రాజీనామా చేయించారని వైసిపి ఎమ్మెల్సీ బత్స సత్యనారాయణ ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందించారు. వీసీలను బెదిరించినట్లు ఎవరూ చెప్పలేదన్నారు. ఇందుకు ఆధారాలు లేకపోవడంతో వెంటనే ప్రివిలైజ్ మోషన్‌ను తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను మంత్రి కోరారు. అదేవిధంగా వైస్ ఛాన్సలర్ల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు అనే పదం ఎక్కడా లేదని లోకేష్ స్పష్టం చేశారు. వారిని బెదిరించామనేది అవాస్తవమని అన్నారు. విద్యాశాఖపై ఎంతసేపైనా చర్చించేందుకు తాము సిద్ధమని అన్నారు.

## 11 రోజుల వరుస నష్టాలకు బ్రేక్ - లాభాలతో కళకళ

ముంబయి, నివాస్ న్యూస్ ప్రతినిధి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. దీంతో 11 రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఓ దశలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ సైతం 22,400 మార్కుకు చేరువైంది. చివరికి 22,350కు చేరువలో ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 73,005.37 (క్రితం ముగింపు 72,989.93) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 73,933.80 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 740.30 పాయింట్ల లాభంతో 73,730.23 వద్ద ముగిసింది. నిఫ్టీ 255.80 పాయింట్ల లాభంతో 22,338.45 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:

అదానీ పోర్ట్స్ (5.02%), టాటా స్టీల్ (7.92%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (4.27%), మహీంద్రా అండ్ మహీంద్రా (4.27%), ఎన్టీపీసీ (4.06%). టాప్ లూజర్స్: బజాజ్ ఫైనాన్స్ (-3.25%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.64%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (-1.25%), జొమాటో (-0.31%), మారుతి (-0.02%).

# చంద్రబాబుతో ఎమ్మెల్సీ గాదె భేటి



నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ఇవాళ ఏపీ సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం నివాసానికి వచ్చిన శ్రీనివాసులు నాయుడును ఎమ్మెల్సీగా విజయం సాధించినందుకు సీఎం అభినందించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారిని గౌరవిస్తామని చెప్పారు. అలాగే తన గెలుపునకు సహకరించిన సీఎంకు శ్రీనివాసులు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, గాదెతో పాటు సీఎంను కలిసిన వారిలో బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించిన ఎంపీ అర్వింద్ !



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీలోకి వస్తే ఆహ్వానిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా తొలగిస్తే పర్సనల్‌గా కలిసి బీజేపీలోకి ఆహ్వానిస్తా అని అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కిషన్ రెడ్డి పై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అసలు తెలంగాణ అభివృద్ధిని కిషన్ రెడ్డి ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు. ప్రధాని మోడీతో ఎవరైనా సఖ్యతగా ఉండాల్సిందే అని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ నేతలు చేతులు ఎత్తేశారని మండిపడ్డారు. గొప్పలకు పోయి గ్యారంటీలు ప్రకటించి.. ఇప్పుడు తిప్పలు పడుతున్నారని విమర్శించారు. హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కిషన్ రెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు.

ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు కిషన్ రెడ్డి ఎందుకు నిధులు తీసుకురాలేదు

ఇదిలా ఉండగా.. తెలంగాణ అభివృద్ధిని కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకుంటున్నారు. తెలంగాణలో అధికార పీఠం నుంచి తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్ రెడ్డి బాధపడుతున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు ఇచ్చింది ప్రధాని మోడీ కానీ ఎయిర్ పోర్టును తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నారు. మరి మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళనకు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు కు కిషన్ రెడ్డి ఎందుకు నిధులు తీసుకురావడం లేదు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం తన వల్లే మంజూరు అయిందని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నారు. మరి దక్షిణభాగం ఎవరి వల్ల ఆగిపోయింది? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉంది. దీన్ని ఆపింది ఎవరు?, తన కంటే చిన్నోడు సీఎం అయ్యాడని కిషన్ రెడ్డికి కడుపుమంట అని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# మహారాష్ట్ర మంత్రి శిక్షపై స్టే విధించిన సెషన్స్ కోర్టు



నివాస్ న్యూస్ ప్రతినిధి ముంబయి : మహారాష్ట్ర మంత్రికి మెజిస్ట్రేట్ కోర్టు విధించిన శిక్షపై నాసిక్‌లోని సెషన్స్ కోర్టు బుధవారం స్టే విధించింది. 1995నాటి మోసం, ఫోర్జరీ కేసులో మెజిస్ట్రేట్ కోర్టు ఈ నెల 20న ఎన్‌సిపి (అజిత్ పవార్ వర్గం) నేత, మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి మాణిక్‌రావ్ కోకాటే, ఆయన సోదరుడు సునీల్ కోకాటేలను దోషులుగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. మరో ఇద్దరిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ తీర్పుపై స్టే విధించాలంటూ ఆ సోదరులు జిల్లా జడ్జి 1 మరియు అదనపు సెషన్స్ జడ్జి (నాసిక్) ఎన్.వి.జివానే ఎదుట అప్పీల్ దాఖలు చేశారు. వారి అప్పీల్‌పై నేడు విచారణకు స్వీకరించిన సెషన్స్ కోర్టు స్టే విధించింది. ప్రభుత్వ కోటా కింద ప్లాట్లు పొందేందుకు నకిలీ డాక్యుమెంట్‌లు సమర్పించారంటూ మాజీ మంత్రి టి.ఎస్.డిఘోలే (లేటు) ఫిర్యాదు చేశారు. మాణిక్‌రావ్ కోకాటే, ఆయన సోదరునికి నాసిక్‌లోని యోలాకర్ మాల ప్రాంతంలోని కాలేజ్ రోడ్‌లో తక్కువ ఆదాయ సమూహం (ఎల్ఐజి) కోసం ముఖ్యమంత్రి 10 శాతం స్వేచ్ఛాదికార కోటా కింద రెండు ప్లాట్‌లను కేటాయించారు. అయితే ప్లాట్ల కోసం తాము ఎల్ఐజి వర్గానికి చెందినవారమని, నగరంలో తమకు సొంత ఇల్లు లేదని తప్పుడు వాదనలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు అనంతరం , కోకాటే సోదరులు, మరో ఇద్దరిపై నాసిక్‌లోని సర్కార్వాడ పోలీస్‌స్టేషన్‌లో మోసం, ఫోర్జరీ మరియు ఇతర నేరాల కింద కేసు నమోదైంది.

# అమెరికా సుంకాలపై డబ్ల్యుటిఒకు కెనడా ఫిర్యాదు




నివాస్ న్యూస్ ప్రతినిధి జెనీవా: అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధిస్తున్న సుంకాల పెంపుదలపై కెనడా ఫిర్యాదు చేసినట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) బుధవారం ధృవీకరించింది. "యుఎస్ ప్రభుత్వం మాకు వేరే మార్గం లేకుండా చేసింది" అని మంగళవారం సాయంత్రం డబ్ల్యుటిఒలో కెనడా శాశ్వత రాయబారి నాడియా థియోడర్ లింక్డ్ఇన్‌లో పేర్కొన్నారు. అమెరికా విధించిన సుంకాలపై ట్రంప్ యంత్రాంగంతో డబ్ల్యుటిఒ సంప్రదింపులు జరపాలని కెనడా ప్రభుత్వం తరపున అభ్యర్థించినట్లు ఆమె తెలిపారు. "అమెరికా విధించిన తాజా సుంకాలపై చైనా ఫిర్యాదును అనుసరించి, అదనపు సుంకాలపై కెనడా మంగళవారం డబ్ల్యుటిఒలో అమెరికాకు వ్యతిరేకంగా వివాద చర్యలను ప్రారంభించింది" అని డబ్ల్యుటిఒ అధికారి ఒకరు ధృవీకరించారు.

# మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





నివాస్ న్యూస్ ప్రతినిధి – పొన్నూరు: మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు కు చెందిన చింతం శ్రీనివాసరావు సహకారంతో నిడుబ్రోలు ఓవర్ బ్రిడ్జి పైన ఉన్న పేదవారికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఆకలిని తీర్చడం గొప్ప మనసున్న వ్యక్తి చింతం శ్రీనివాస్ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన చింతం శ్రీనివాస్ కి ఉమాశంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు మేము చేసే కార్యక్రమాల్లో మీరు కూడా భాగస్వామిలు అవుతారని అన్నారు

ఈ కార్యక్రమంలో ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళ్లు సంప్రదించండి 8333089722.

# భానుడి భగభగ



రాజమహేంద్రవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి వేసవి పూర్తిగా రాకముందే జిల్లాలో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. గడిచిన రెండు వారాలుగా రోజురోజుకు భానుడు భగ భగమంటున్నాడు. ఫిబ్రవరి రెండో వారం నుంచే ఎండల తీవ్రత ప్రారంభమైంది. మార్చినాటికి ఇవి మరింత ముదిరాయి. ఇక ఎలా ఉండబోతోందనే జనం బెంబేలెత్తుతున్నారు. మరో పక్క రాత్రి వేళలో పొద్దుపోయిన తర్వాత చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ విచిత్ర వాతావరణంలో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, చిన్నారులు వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువ ఉంటాయనే వాతావరణ హెచ్చ రికలతో మరింత ఆందోళన పెరిగింది. 36 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. మొదటి వారంలోనే పలుప్రాంతాల్లో 38 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో పక్క ఉక్కపోత ప్రజలను కుదురుగా ఉండనీయట్లేదు. జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో ఎసిలు, కూలర్ల వినియోగం పెరిగింది. చాలా మంది తమ ఇళ్లలో ఉన్న ఎసిలకు సర్వీసింగ్ చేయిస్తున్నారు. వీటితో పాటు కూలర్లు కూడా రిపేరు చేయించుకుంటున్నారు. అలాగే ఎత్తయిన భవనాల్లో ఉండేవాళ్లు కూల్ పేయింట్లను వేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. గ్రామాల్లో కూడా జనం ఇళ్లపైన ఆరుబయట పడుకోవటం ఆరంభించారు. మార్చి చివర నాటికి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఇంత ఎండలేదని ఈ సారి భానుడు భగ భగమంటున్నాడని ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి ఈ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. దీంతో మధ్యాహ్నం విద్యార్థులు తిరుగు ప్రయాణంలో అవస్థలు పడుతున్నారు. అలాగే ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షలు ప్రారంభం కావటంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరీక్షలు ఉదయమే ప్రారంభం అవుతాయి కనుక ఎండ తీవ్రత కొద్దిగా తక్కువ ఉన్నా పరీక్ష ముగిసే సమయానికి మాత్రం ఎండలు అదరగొట్టే అవకాశం ఉంటుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలకు సిద్ధమవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఐసిడిఎస్ వారి హెల్త్ ఉమెన్ - హ్యాపీ ఉమెన్ ప్రోగ్రాం



పలమనేరు (చిత్తూరు) : నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వులు, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు మార్చి, 8 న జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా "హెల్త్ ఉమెన్ – హ్యాపీ ఉమెన్ " ఐసిడిఎస్ సిబ్బంది పలమనేరు పురపాలక సంఘ హెల్త్ సెక్రెటరీలతో గర్భవతులు తీసుకొనవలసిన జాగ్రత్తలు, బాలింతలకు పౌష్టిక ఆహారము తీసుకోనుటలో చిరుధాన్యాలు, యోగా పై అవగాహన కల్పించి వారికి పౌష్టిక ఆహారము కిట్ ను సరఫరా చేయడము జరిగినది, గర్భవతులు మరియు బాలింతలు తీసుకొనవలసిన పౌష్టికాహారమును ప్రదర్శించి అవగాహన కల్పించడము జరిగినది. పై కార్యక్రమము నందు కమీషనర్ రమణా రెడ్డి , సిడిపిఒ అధికారి ఇందిరా ప్రియదర్శిని , ఐడిసిఎస్ సూపర్ వైజర్లు నజీమ గారు, మాధవిలతా , ద్రాక్షాయిణి , మునిసిపల్ మేనేజర్ ఎస్ఎం ఖాదర్ మొహిద్దీన్ , మెప్మా డిపార్టుమెంటు సిఎంఎం బాబా , పురపాలక సంఘ హెల్త్ సెక్రెటరీలు తదితరులు పాల్గనడము జరిగినది. మరియు పలమనేరు పురపాలక సంఘ పరిధిలో పాస్టిక్ వాడకము నివారణ చర్యలలో భాగంగా పురపాలక సంఘ శానిటరీ ఇన్స్పెక్టర్ వారు, శానిటేషన్ సెక్రెటరీలు, టాస్క్ ఫోర్సు, వార్డు మహిళా సెక్రెటరీలు, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు మరియు పురపాలక సంఘ సిబ్బంది పట్టణము లోని పలు దుకాణములపై ఆకస్మిక తనిఖీలు జరిప్ ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బ్యాగ్ లు సీజ్ చేసి ప్లాస్టిక్ వినియోగము వల్ల వచ్చు నష్టాలను వివరించి వాటి స్థానములో గుడ్డ సంచులు, జ్యూట్ సంచులు నివియోగించవలసినదిగా దుకాణదారులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడము జరిగినది. తదుపరి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బ్యాగ్ లు వినియోగించినా లేదా అమ్మకము జరిపినా జరిమానా విధించి మరియు చట్టపరమైన చర్యలు గైకొనబడునని తెలియజేయడమైనది.

# చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం

తడ (తిరుపతి) నివాస్ న్యూస్ ప్రతినిధి తడ మండలంలోని మాంబట్టు గ్రామం అపాచీకు వెళ్లే రోడ్డు ప్రక్కన వున్న చెరువులో బుధవారం ఉదయం గుర్తు తెలియని మహిళ మృతదేహంను గుర్తించి బయటకు తీశారు. ఈ మృతదేహం సుమారుగా నాలుగు రోజుల నుండి ఐదు రోజులుగా చెరువు నీటిలో ఉంటునట్లుగా పోలీసు వారు అంచనా వేస్తున్నారు. ఈ మృతదేహం ను ముందుగా అక్కడే ఉన్న పందులను మెపుకునే వారు తమ పంది ఒకటి కనిపించడం లేదని వెతుకుతున్న సమయంలో వారికి చెరువు నీటి లో మృతదేహం తేలుతూ దుర్వాసన వస్తుండడంతో భయపడి పోలీసు వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసు వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తాడు సాయంతో బయటకు తీసారు. మృతదేహం పురుగులు పట్టి దుర్వాసన వస్తుంది.బట్టలను బట్టి మృతదేహం మహిళ దిగా గుర్తించారు.

# మృణాల్.. పస లేని పార్టీ!




సినిమాల్లో సీరియస్ రోల్స్, ఎమోషనల్ క్యారెక్టర్స్ పోషించే మృణాళ్ ఠాకూర్ రియల్ లైఫ్‌లో మాత్రం పూర్తి భిన్నంగా ఉంటుంది. సినిమాల్లో సీరియస్ రోల్స్, ఎమోషనల్ క్యారెక్టర్స్ పోషించే మృణాళ్ ఠాకూర్ రియల్ లైఫ్‌లో మాత్రం పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎప్పుడూ ఉల్లాసంగా, నవ్వుతూ, ఫుల్ ఎనర్జీతో కనిపించే ఆమె సోషల్ మీడియాలోనూ అదే ఎటిట్యూడ్‌ను కొనసాగిస్తుంటుంది. ఇక ఈమధ్య కెరీర్ పరంగా వేగం తగ్గినా సరే బాలీవుడ్ లో మళ్ళీ బిజీ అయ్యే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం ఆమె అజయ్ దేవగన్ హీరోగా తెరకెక్కుతున్న సన్ ఆఫ్ సరదార్ 2లో కూడా నటిస్తోంది. ఈ సినిమా భారీ అంచనాల మధ్య తెరకెక్కుతుండగా, మృణాళ్ క్యారెక్టర్‌కు మంచి స్కోప్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రెండు ఇండస్ట్రీల్లోనూ ఎంటర్టైనింగ్, పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ ఎంచుకుంటూ కెరీర్‌లో నెక్స్ట్ లెవల్‌కి వెళ్లేందుకు ఆమె సిద్ధమవుతోంది. ప్రసన్న కుమార్ బెజవాడ ఇక పర్సనల్ లైఫ్ లో ఆమె ఎంజాయ్ చేసే విధానం ఎలా ఉంటుందో ఇటీవలే తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా వీడియో ద్వారా తెలిపింది. వీడియో షేర్ చేస్తూ, 'హిట్టు పాటకి ఫ్లాప్ షో' అనే క్యాప్షన్‌తో తన ఫాలోవర్లను నవ్వించింది. మృణాళ్ తన టీమ్‌తో కలిసి కార్‌లో ట్రావెల్ చేస్తూ ధనుష్ పాపులర్ సాంగ్ 'వై థిస్ కోలేవేరి' పాటను సరదాగా ఆలపించింది. షూటింగ్ ముగిసిన తర్వాత తమకు ప్యాక్ అప్ డాన్స్ చేసే అవకాశం రాలేదని, అందుకే కార్‌లోనే మజా చేసుకున్నామని చెప్పింది అసలు మ్యాటర్ ఏంటంటే! సింపుల్ కానీ ఫన్నీ వీడియో కావడంతో నెటిజన్లు కూడా దీన్ని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో వీడియోపై భిన్నమైన కామెంట్స్ వస్తున్నాయి. పాపం పస లేని పార్టీలో మృణాల్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక కేవలం సరదా వీడియోలే కాదు, ఇటీవల మృణాళ్ తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా పలు ఇంట్రెస్టింగ్ ఫోటోలు షేర్ చేసింది. కేవలం లుక్‌తోనే కాదు, మృణాళ్ ఆరోగ్యంపై, పర్సనల్ కేర్‌పై కూడా చాలా కేర్ తీసుకుంటుంది. %బూశ్రీంశీ =ఘుం% – మజాకా.. ఎక్కడ తేడా కొట్టింది? గతేడాది డెంగ్యూ రావడంతో భారీగా హెయిర్ ఫాల్ సమస్య ఎదుర్కొన్నానని ఇటీవల షేర్ చేసింది. కానీ సరైన ట్రీట్మెంట్, న్యూట్రీషన్ మెయింటెయిన్ చేయడంతో ఇప్పుడు కొత్తగా తల వెంట్రుకలు పెరుగుతున్నాయని ఆనందం వ్యక్తం చేసింది.

# 'మాస్' కోసం 'ఫ్యామిలీ' త్యాగం.. నాని కరెక్టేనా?



మాస్‌లో మాత్రం రీచ్ తక్కువగా ఉండేది. చాలా ఏళ్ల పాటు ఇదే అభిప్రాయం కొనసాగింది. కానీ గత కొన్నేళ్లలో నాని మేకోవర్ కోసం గట్టి ప్రయత్నమే చేస్తున్నాడు. నేచురల్ స్టార్ నానికి ఎప్పుడో స్టార్ ఇమేజ్ వచ్చినా.. అతను పక్కా క్లాస్ అనే ముద్రే పడిపోయింది. తనకు ఫ్యామిలీస్‌లో, క్లాస్ అభిమానుల్లో మంచి ఫాలోయింగ్ వచ్చినా.. మాస్‌లో మాత్రం రీచ్ తక్కువగా ఉండేది. చాలా ఏళ్ల పాటు ఇదే అభిప్రాయం కొనసాగింది. కానీ గత కొన్నేళ్లలో నాని మేకోవర్ కోసం గట్టి ప్రయత్నమే చేస్తున్నాడు. 'ఎంసీఏ'లో అతడికి మాస్ ఎలివేషన్లు పడ్డాయి. ఫైట్లు కూడా కొంచెం గట్టిగానే చేశాడు. ఆ తర్వాత 'దసరా'తో నాని పెద్ద షాకే ఇచ్చాడు. అందులో నాని క్యారెక్టరైజేషన్, డైలాగ్స్, లుక్ అన్నీ కూడా మారిపోయాయి. నేచురల్ స్టార్‌ను అంత మాస్‌గా అప్పటిదాకా ఎవ్వరూ చూపించలేదు. నాని చిత్రంలో అంత వయొలెన్స్ ఉండడం కూడా ఆశ్చర్యానికి గురి చేసింది. మాస్‌లో నానికి ఆ సినిమా రీచ్ పెంచింది. అదే సమయంలో ఫ్యామిలీ ఆడియన్స్ ఆ సినిమాను ఆశించిన స్థాయిలో చూడలేదనే చర్చ కూడా జరిగింది. ఐతే 'హాయ్ నాన్న'తో వాళ్లకు కావాల్సింది ఇచ్చేశాడు నాని ప్రసన్న కుమార్ బెజవాడ 'సరిపోదా శనివారం' ఇటు మాస్, అటు క్లాస్ ఆడియన్స్‌కు నచ్చింది. ఫ్యామిలీ ఆడియన్స్‌కు కూడా అది ఓకే అనిపించింది. కానీ ఇటీవల రిలీజైన నాని కొత్త చిత్రాల ప్రోమోలు మాత్రం ఫ్యామిలీ ఆడియన్స్‌ను కంగారెత్తించేశాయి. 'హిట్–3'లో వయొలెన్స్ చూసి వామ్మో అనుకున్నారు ఫ్యామిలీ ఆడియన్స్. ఇంత వయొలెన్స్ భరించలేం అనుకున్నారు ఆ వర్గం. ఇక లేటెస్ట్‌గా వచ్చిన 'ది ప్యారడైజ్' సినిమాలో బూతు డైలాగులకు ఆ వర్గం బెంబేలెత్తిపోయింది. బూతులను నార్మలైజ్ చేయడం గురించి ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతోంది. టీజర్లనే ఇలాంటి బూతులు పెడితే.. ఇక సినిమా ఎలా ఉంటుందో.. ఫ్యామిలీ ఆఢియెన్స్ ఎలా థియేటర్లకు వచ్చి ఈ సినిమా చూడగలరో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంకెవరి సినిమాలోనో ఇలా ఉంటే ఏమో కానీ.. నాని లాంటి ఫ్యామిలీస్ మెచ్చే హీరో చిత్రం ఇంత ఘాటుగా ఉండడం ఏంటి అంటున్నారు. ఐతే బోల్డ్ కంటెంట్‌కు బాగా అలవాట పడ్డ ఈ తరం యువతకు, మాస్‌కు ఈ టీజర్ బాగానే ఎక్కేసింది. వాళ్లు టీజర్ చూసి ఊగిపోతున్నారు. కానీ మాస్‌లో రీచ్ కోసం నాని ఫ్యామిలీ ఆడియన్స్‌ను దూరం చేసుకుంటున్నాడని, ఇది కరెక్ట్ కాదనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.


# కయదు వీడియోస్ ట్రెండ్ చేస్తున్నారుగా..!



ఆ సినిమా చూసిన తమిళ ఆడియన్స్ ఆమె గురించి ఆహా ఓహో అనేస్తుంటే తెలుగు ఆడియన్స్ కూడా అమ్మడిని తెగ ఫాలో అవుతున్నారు. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కు ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ వచ్చింది. సినిమాలో అనుపమ పరమేశ్వరన్ కూడా ఒక హీరోయిన్ కాగా ఆమె కన్నా కయదు యూత్ ఆడియన్స్ కు దగ్గరైంది. ముఖ్యంగా సినిమాలో ఆమె గ్లామర్ లుక్స్, యాక్టింగ్ అంతా నచ్చేసింది. డ్రాగన్ సినిమాతో కయదు లోహార్ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా చూసిన తమిళ ఆడియన్స్ ఆమె గురించి ఆహా ఓహో అనేస్తుంటే తెలుగు ఆడియన్స్ కూడా అమ్మడిని తెగ ఫాలో అవుతున్నారు. ప్రసన్న కుమార్ బెజవాడ ఐతే కయదు లోహార్ ఆల్రెడీ తెలుగులో 3 ఏళ్ల క్రితమే ఒక సినిమా చేసింది. శ్రీ విష్ణు చేసిన అల్లూరి సినిమాలో అమ్మడు హీరోయిన్ గా నటించింది. ఐతే ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో ఆ టైం లో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. కానీ డ్రాగన్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఇప్పుడు అల్లూరి సినిమా క్లిప్స్, సాంగ్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. డ్రాగన్ చూశాక ఆమెను మరింత ట్రెండ్ చేస్తున్నారు. తెలుగు సోషల్ మీడియాలో కయదు లోహార్ ఒక ట్రెండింగ్ టాపిక్ గా మారింది. అమ్మడి గురించి ప్రత్యేకమైన చర్చలు జరుపుతున్నారు. ఇక కయదుకి ఆఫర్లు కూడా వరుస కడుతున్నాయి. ఇప్పటికే అనుదీప్, విశ్వక్ సేన్ కాంబో సినిమా ఫంకీలో అమ్మడు ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఈ సినిమాతో పాటు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. కయదు కూడా తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమకు సూపర్ హ్యాపీగా ఉంది. తెలుగులో ఒక్కసారి క్లిక్ అయితే ఆ హీరోయిన్ కి స్టార్ రేంజ్ వచ్చినట్టే లెక్క. తెలుగులో స్టార్ స్టేటస్ వస్తే మిగతా అన్ని భాషల్లో కూడా అదే రేంజ్ ఆఫర్లు

## నివాస్ న్యూస్ సినిమా

# నభా నటేష్.. హీటెక్కిస్తున్న గ్లామర్ ట్రీట్



తాజాగా ఆమె పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోలు నెటిజన్ల మతిపోగొడుతున్నాయి. ఇందులో నభా తన బోల్డ్ లుక్స్‌తో అందర్నీ ఫిదా చేసేసింది. టాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ తన స్టైల్ స్టేట్మెంట్‌తో మరోసారి ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది. సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో, అదే స్థాయిలో తన స్టన్నింగ్ ఫోటోషూట్‌లను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోలు నెటిజన్ల మతిపోగొడుతున్నాయి. ఇందులో నభా తన బోల్డ్ లుక్స్‌తో అందర్నీ ఫిదా చేసేసింది. స్టన్నింగ్ లుక్స్‌తో ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోషూట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్లాక్ కలర్ కెల్విన్ క్లీన్ బ్రా, లూజ్ బేజీ షర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో నభా తన గ్లామర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఒంటి మీద కవర్ చేసుకునేలా ఒక క్యాజువల్ లుక్ ఇచ్చినప్పటికీ, తన ఎక్స్‌ప్రెషన్స్‌తో సోషల్ మీడియాలో హీటెక్కిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ లుక్స్‌లో నభా మోడ్రన్ యాంగిల్‌లో కొత్తగా కనిపించడం అభిమానులకు మజానే అందిస్తోంది. ప్రసన్న కుమార్ బెజవాడ ఈ ఫోటోలను షేర్ చేస్తూ, నభా "మార్చి అంటే ఫిబ్రవరి మాత్రమే, మంచి లైటింగ్ ఉంటే!" అంటూ క్యాప్షన్ జత చేసింది. ఈ క్యాప్షన్ ఆమె ఫోటోషూట్‌కు ఎంత కష్టపడ్డారో చెప్పకనే చెబుతోంది. నెటిజన్లు ఆమె లుక్స్‌పై ఫిదా అవుతూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. టాలీవుడ్‌లో నభా గ్లామర్‌కు ఓ రేంజ్ ఉంది, బోల్డ్‌నెస్‌కీ, క్లాస్‌కీ మిక్స్ నువ్వే.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, నభా ప్రస్తుతం 'స్వయంభు' సినిమాలో నిఖిల్‌కు జోడిగా నటిస్తోంది.